ఆదివారం 25 ఆగస్టు 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ప్రజా సమస్యల పరిష్కారానికే
## ప్రథమ ప్రాధాన్యం
- వ్యవసాయ మంత్రి కింజరాపు

4

విశాఖ మెడ్‌టెక్ జోన్
## మరో ఘనత
- దేశంలోనే తొలిసారిగా మంకీపాక్స్ ఆర్టీ పీసీఆర్ కిట్ తయారీ

6



5 లో

## ఆయన అబద్ధాల రెడ్డి
- జగన్‌పై మండిపడ్డ హోంమంత్రి అనిత



5 లో

## జగన్ విమర్శలు హాస్యాస్పదం
- కార్మికమంత్రి సుభాష్ ధ్వజం



5 లో

## జగన్ మానసిక స్థితి బాగాలేదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



7 లో

## సోలార్ విద్యుదుత్పత్తికి ప్రభుత్వం ప్రాధాన్యం
విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న
## డీవీసీ ఆసుపత్రి
- 6వ వార్షికోత్సవంలో మంత్రి సత్యకుమార్ ప్రశంస
- ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని వెల్లడి

6 లో





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కలిశారు. ఇటీవల సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో మంద కృష్ణ హైదరాబాద్‌లోని ఏపీ సీఎం నివాసంలో చంద్రబాబును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంద కృష్ణకు శాలువా కప్పి చంద్రబాబు సత్కరించారు.

# కదులుతున్న డొంక!




- టీడీఆర్ బాండ్లపై తిరుపతిలో రంగంలోకి సీఐడీ
- పట్టణ ప్రణాళిక దస్త్రాల పరిశీలన
- 2019-24 మధ్య బాండ్ల జారీపై సర్కారు దృష్టి
- వైసీపీ హయాంలో భారీ కుంభకోణం
- ఒక్క తణుకులోనే రూ.691 కోట్ల స్కాం
- తిరుపతి, విశాఖపట్నం, గుంటూరులోనూ దోపిడీ
- నిగ్గుతేల్చనున్న కూటమి ప్రభుత్వం
- బాండ్ల అక్రమాల అడ్డుకట్టకు చర్యలు

2 లో

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి
## మంత్రి లోకేష్ ఆర్థిక సాయం



- వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్లేందుకు సాదియా అల్మాస్‌కు రూ. 3లక్షలు అందజేత
- ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో సాయం
- దేశానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించిన మంత్రి
- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన సాదియా కుటుంబ సభ్యులు

4 లో

## అమరావతి నిర్మాణానికి కొత్తగా టెండర్లు



- పనుల ప్రారంభానికి మరో మూడు నెలలు
- మంత్రి నారాయణ వెల్లడి
- రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ పనుల పరిశీలన
- 50 శాతం పూర్తయిందని వెల్లడి

7 లో

## జగన్‌రెడ్డి బంధువునంటూ భూమి కబ్జా



3 లో

- పొలం ఆక్రమించి బెదిరిస్తున్నారని వల్లభనేని బాధితురాలి ఆవేదన
- పెద్దిరెడ్డి అనుచరుడు మాజీ ఎమ్మెల్యే సోదరుడి దందాపై చర్యలకు వినతి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ నేతల భూ కబ్జాలపై పలు ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ, ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, రామారావు

రాష్ట్రంలో 11 నగర వనాల అభివృద్ధికి
## కేంద్రం నిధులు మంజూరు

- తొలివిడతగా రూ.15.4 కోట్లు
- 30న వేడుకగా వనమహోత్సవం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడి



5 లో

# కదులుతున్న డొంక!

- టీడీఆర్ బాండ్లపై తిరుపతిలో రంగంలోకి సీఐడీ
- పట్టణ ప్రణాళిక దస్త్రాల పరిశీలన
- 2019-24 మధ్య బాండ్ల జారీపై సర్కారు దృష్టి
- వైసీపీ హయాంలో భారీ కుంభకోణం
- ఒక్క తణుకులోనే రూ.691 కోట్ల స్కాం
- తిరుపతి, విశాఖపట్నం, గుంటూరులోనూ దోపిడీ
- నిగ్గుతేల్చనున్న కూటమి ప్రభుత్వం
- బాండ్ల అక్రమాల అడ్డుకట్టకు చర్యలు

అమరావతి (చైతన్య రథం): గత వైసీపీ ఏలుబడిలో సాగిన దారుణ దోపిడీల్లో టీడీఆర్ బాండ్ల కుంభకోణం ప్రత్యేకం. టీడీఆర్ బాండ్ల పేరుతో పుర, నగరపాలక సంస్థలను వైకాపా నేతలు దారుణంగా దోచేశారు. ఒక్క తిరుపతిలోనే టీడీఆర్ బాండ్ల పేరుతో వైకాపా నేతలకు దక్కిన కమీషన్లు రూ.500 కోట్లు అని వినిపిస్తే.. తణుకు మున్సిపాల్టీలో రూ.754 కోట్ల బాండ్లు జారీ చేస్తే.. వాటిలో రూ.691 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ విచారణలో వెల్లడైంది. మాస్టర్ప్లాన్ రోడ్ల విస్తరణ, కొత్త నిర్మాణాలతో కోల్పోయిన స్థలాలకిచ్చే బాండ్లలో.. ఇలా వైసీపీ నేతలు శక్తిమేరకు దోచేశారన్నది నిజం. అసలు టీడీఆర్ బాండ్ల జారీలో వైసీపీ అనుసరించిన విధానమే కొత్త సర్కారుకు పెద్ద షాక్. మొత్తం వ్యవహారంపై సీఐడీ దర్యాప్తు నిర్వహిస్తే తప్ప.. వ్యవహారం కొలిక్కిరాదని ప్రభుత్వం కొద్దిరోజులుగా యోచిస్తోంది. మొత్తం వ్యవహారంలో న్యాయపరమైన అంశాలు కూడా ఇమిడివున్న నేపథ్యంలో.. సీఐడీ దర్యాప్తునకు ఆదేశించే అవకాశం ఉందా? లేదా? అన్న అంశంపైనా ప్రభుత్వం నిపుణుల సలహాలను తీసుకున్న విషయం విదితమే. తాజాగా -తిరుపతిలో భారీగా జారీ అయిన టీడీఆర్ బాండ్ల అక్రమాలను నిగ్గు తేల్చేందుకు శనివారం సీఐడీ రంగంలోకి దిగింది. అభివృద్ధి పేరిట ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే. తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన కుంభకోణంపై విచారణకు సీఐడీ రంగంలోకి దిగింది. సీఐడీ అధికారులు శనివారం పట్టణ ప్రణాళిక విభాగంలో దస్త్రాలను పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ పేరిట అవినీతికి తెరలేపిన వైకాపా నేతలు.. వేల కోట్లు దోచుకున్నారన్న ఆరోపణలున్నాయి. దాదాపు రూ.2,500కోట్ల మేర టీడీఆర్ బాండ్లు తిరుపతి పురపాలక విభాగం నుంచి జారీ అయ్యాయన్నది అంచనా. అయితే, టీడీఆర్ బాండ్ల మాటున సాగిన అక్రమాలపై విచారణ నిర్వహించాలన్న తెదేపా నేత రవినాయుడు ఫిర్యాదుతో సీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.

### ఒక్క తణుకులోనే రూ.691 కోట్ల స్కాం

ఎకరాల్లో సేకరించిన స్థలానికి చదరపు గజాల్లో పరిహారం లెక్కగట్టి ఇవ్వడమనే విచిత్ర స్కాంకు నాంది పలికింది వైసీపీ. పట్టణ స్థానిక సంస్థలు చేపట్టే రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి పనుల్లో ఎకరాల్లో స్థలాలు కోల్పోయిన వారికి నిబంధనలకు విరుద్ధంగా చదరపు గజాల్లో టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. తణుకు పురపాలక సంఘంలో చోటుచేసుకున్న అక్రమాలు తక్కువేం కాదు. ఎకరా స్థలానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని విలువ ప్రకారం రూ.55 లక్షలమేర టీడీఆర్ బాండ్లు ఇవ్వాలి. వైసీపీ ప్రజాప్రతినిధులు అధికారులతో కుమ్మక్కై.. వేరొక ఇంటి నంబరు ఆధారంగా ఎకరా భూమి విలువ రూ.10 కోట్లుగా లెక్కించి చ.గజాల్లో బాండ్లు జారీ చేశారు. తణుకులో మొత్తం రూ.754 కోట్ల విలువైన బాండ్లు జారీ చేస్తే.. వాటిలో రూ.691 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ విచారణ లో వెల్లడైంది. ఈ కుంభకోణంలో.. పురపాలక సంఘం కమిషనర్ సహా ముగ్గుర్ని ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేశారు. మొత్తం వ్యవహారం వెనుక వైసీపీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పాత్ర ఉన్నట్టు ఆరోపణలు గుప్పుమన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించే అంశాన్ని పరిశీలిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పురపాలకశాఖ మంత్రి నారాయణ సమావేశమై.. కుంభకోణం పరిస్థితిని కూలంకషంగా వివరించడం తెలిసిందే. 2019-24 మధ్య తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, తాడేపల్లిగూడెం పుర, నగరపాలక సంస్థల్లో భారీగా జారీచేసిన టీడీఆర్ బాండ్లపైనా సీఐడీతో విచారణ దిశగా ప్రభుత్వం అడుగులేసింది.

### బాండ్లలో రూ.కోట్లు స్వాహా

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి భారీ కుంభకోణం వెలుగులోకి రాలేదు. టీడీఆర్ బాండ్ల విషయంలో అవినీతి ఊడలు అంతలోతుకు పాతుకుని ఉన్నాయి. దశాబ్దాల కిందట ఏర్పడిన పేదల కాలనీలకు, మురికివాడలకు, ఎప్పుడో వేసిన రహదారులకు, వివాదాస్పద స్థలాలకు, భూములకు పుర, నగరపాలక సంస్థల ద్వారా వైసీపీ నేతలు అడ్డగోలుగా బాండ్లు జారీ చేయించారు. టీడీఆర్ బాండ్ల అడ్డగోలు వ్యవహారాల్లో మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)ను ప్రధానంగా చెప్పుకోవాలి. వైసీపీకి వీరవిధేయులైన కమిషనర్ల ద్వారా అప్పటి పాలక నేతలు కోట్లు కొల్లగొట్టారు. వైసీపీ నేత చేపట్టిన వెంచరుకు ముందున్న సీబీసీఎన్సీ స్థలంలో కొంతభాగం 17 ఏళ్ల తరువాత మాస్టరాన్ రోడ్డు నిర్మాణానికి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పి.. ఆ స్థలానికి రూ.63 కోట్ల విలువైన టీడీఆర్ బాండ్లు జారీ చేసేయ్యడం.. ఎంతటి దారుణ దోపిడీ జరిగిందో చెప్పకనే చెబుతుంది. అలాగే విశాఖలోని అనేక ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడి.. కోట్ల రూపాయలమేర నగర పాలక సంస్థ బాండ్లు జారీ చేసేంది.

### తిరుపతిలో భూమన, అతని కొడుకు..!

వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌రెడ్డికి నగరపాలక అధికారులు దాసోహమయ్యారు. తిరుపతిలో రూ.4 వేల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్లు అప్పట్లో ప్రతిపక్ష తెదేపా నేతలు ఆరోపించారు. మాస్టర్ప్లాన్ రహదారుల అభివృద్ధిపేరుతో వైకాపా నేతలు పక్కా ప్రణాళిక ప్రకారం స్థలాలు కోల్పోయిన వారి పేరుతో బాండ్లు తీసుకుని కోట్లు కొల్లగొట్టారు. నివాస ప్రాంతాల్లో స్థలాలు కోల్పోయినా అవి కమర్షియల్ ప్రాంతాల్లో ఉన్నవిగా చూపించి బాండ్ల విలువ పెంచేయడం బరితెగింపునకు నిదర్శనం. వైకాపా నేతలకు సబ్ రిజిస్ట్రార్లు సహకరించడంతో.. రూ.వేయి కోట్ల విలువైన బాండ్ల విక్రయాల్లో కమీషన్ల కిందే వైకాపా నేతల జేబుల్లోకి రూ.400-500 కోట్ల వరకు వెళ్లాయని తెలుస్తోంది.

### కాకినాడలోనూ భారీగా..

వైకాపాకు విధేయుడైన ఒక అధికారిని కమిషనర్ సీట్లో కూర్చోబెట్టి.. వైసీపీ హయాంలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఎద్ద కథే నడిపాడు. ఓపెన్ స్పేస్‌లో చేపట్టిన కన్వర్షబుల్ స్టేడియంపై ప్రైవేటు వ్యక్తులకు రూ.64.62 కోట్ల విలువైన టీడీఆర్ బాండ్లు ఇవ్వడం ఒక ఎత్తయితే, కొద్ది రోజులకే మళ్లీ అదే స్థలాన్ని కమర్షియల్ ప్రాంతంగా చూపించి బాండ్ల విలువను రూ.129.25 కోట్లకు పెంచడం.. ఇక్కడ జరిగిన కుంభకోణంలో అతి పెద్ద లీల. ఇలా రాష్ట్రంలో అనేక మున్సిపాల్టీలు, నగర పాలికల్లో పెద్దఎత్తున టీడీఆర్ బాండ్ల కుంభకోణం చోటు చేసుకోవడంతో.. కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని నిగ్గుతేల్చేందుకు అడుగులేస్తోంది.

### అక్రమాల అడ్డుకట్టకు చర్యలు

ఇదిలావుంటే.. టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలను నిరోధించేందుకు సర్కారు చర్యలు తీసుకుంటోంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖతో టౌను ప్లానింగ్ విభాగాన్ని అనుసంధానించడం ద్వారా అక్రమాలను నిరోధించవచ్చన్నది సర్కారు యోజన. ఈ ప్రక్రియ సాగించేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సైతం రూపొందించే చర్యలు తీసుకోవాలని.. ఈ రెండు విభాగాలతో సమావేశంనిర్వహించిన మున్సిపల్ మంత్రి నారాయణ ఆదేశించారు. సర్వేనెంబర్లు, ఈసీ, ఓనర్‌షిప్ డాక్యుమెంట్లు పారదర్శకంగా ఉండేలాచర్యలు తీసుకోవాలని సూచిస్తూ.. దీనివల్ల కొంతమేర అక్రమాలు నిరోధించవచ్చని మంత్రి నారాయణఅధికారులకు సూచించారు.

## చంద్రబాబు పాలనలో పంచాయతీలకు స్వర్ణయుగం



- నిధుల విడుదలతో గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పన
- పీఆర్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్
- పంచాయతీరాజ్ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం

తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారిని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీలకు మంచిరోజులు వచ్చాయన్నారు. 13 వేల గ్రామ పంచాయతీలకు, 150 మున్సిపాలిటీలకు రూ.1500 కోట్లు విడుదల చేయించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు హయాంలో గ్రామాలకు మళ్లీ స్వర్ణయుగం వచ్చిందని ప్రశంసించారు. జన్మభూమి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా 3.50 లక్షల గ్రామీణ ప్రజలు కనీస సౌకర్యాలు పొందుతారని తెలిపారు. అనంతరం ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, అమెరి కాలో ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తికొండ శ్రీనివాసరావు తిరుమలకొండపై నూతనంగా నిర్మించిన గాయత్రీ నిలయానికి రాజేంద్రప్రసాద్, పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి, విజయనగరం ఎంపీగా ఎన్నికైన కలిశెట్టి అప్పలనాయుడును ఆహ్వానించి ఆతిథ్యం ఇచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎన్ఆర్ఐ గుత్తికొండ శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి తదితరులు ఉన్నారు.



కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను శనివారం ఢిల్లీలో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఎ.పి. ఫైబర్ నెట్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదికను కేంద్రమంత్రికి సురేష్ కుమార్ సమర్పించారు. భారత్ నెట్ ప్రాజెక్టును మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి బంధువునంటూ భూమి కబ్జా



◆ పొలం ఆక్రమించి బెదిరిస్తున్నారని వల్లభనేని బాధితురాలి ఆవేదన

◆ పెద్దిరెడ్డి అనుచరుడు మాజీ ఎమ్మెల్యే సోదరుడి దందాపై చర్యలకు వినతి

◆ టీడీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ నేతల భూ కబ్జాలపై పలు ఫిర్యాదులు

◆ అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ, ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, రామారావు

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ నేతల భూ కబ్జాలపై మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. శనివారం కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్‌బాబు, దువ్వారపు రామారావు, పార్టీ నాయకుడు బుచ్చిరాం ప్రసాద్‌లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శివలీల తన గోడు చెప్పుకుంటూ తాము కొనుగోలు చేసిన భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని ఫిర్యాదు చేసింది. తమను పొలంలోకి వెళ్లనివ్వడం లేదని వెళితే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయిం ది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆఫీసుకు పిలిచి భయపెట్టారని న్యాయం చేయాలని వేడుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ అధికారులను ఫోన్ చేసి విచారించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

## జగన్‌రెడ్డి బంధువంటూ భూమి కబ్జా

- తమకు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం హెచ్.నిడమానూరు గ్రామంలో వారసత్వంగా వచ్చిన భూమి ఉందని, తన మామగారి మరణాంతరం తన భర్త దానికి వారసుడిగా ఉండగా జగన్ రెడ్డి బంధువు అని చెప్పుకుంటున్న వైసీపీ నేత నల్లమలుపు కృష్ణారెడ్డి(బుల్లెట్ కృష్ణారెడ్డి) కబ్జా చేశాడని ఆయనపై చర్యలు తీసుకుని తమ భూమి తమకు ఇప్పించాలని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం జూపూడి గ్రామానికి చెందిన సుగుణ వాపోయారు.

- తన పొలం 5.81సెంట్ల భూమిలో 30 అడుగుల మేర మట్టిని తవ్వేసి అక్రమంగా తోలుకుపోయారని.. పొలం జాడ లేకుండా చేశారని సరిహద్దులు కొలిచి ఇవ్వాలని సర్వేయర్‌ను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాడని బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన పాలడుగు కస్తూరి ఫిర్యాదు చేసింది. సర్వేయర్ ఫణిపై చర్యలు తీసుకుని మట్టి తవ్వకాలకు కారకులపై చర్యలు తీసుకోవాలని కోరింది.

## పెద్దిరెడ్డి, పిన్నెల్లి అనుచరుల భూకబ్జాలు

- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్బలంతో మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి సోదరు డు జగన్నాథరెడ్డితో అధికారులు కుమ్మక్కై తమ భూమిని కొట్టేసేందుకు కుట్రపన్నారని చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గం పులిచెర్లకు చెందిన మహిళ ఫిర్యాదు చేసింది. భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

- మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతో ఆయన బినామీ రామవరపు శంకర మూర్తి, మరికొందరు కలిసి వడ్డెర కులస్తులు శ్మశానం కోసం కొను గోలు చేసిన భూమిని కబ్జా చేసి 400లకు పైగా సమాధులు ధ్వంసం చేశారని, తిరిగి తమపైనే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మాచర్ల నియోజక వర్గం వడ్డెర సంక్షేమ సంఘం సభ్యుల మొరపెట్టుకున్నారు.

## వల్లభనేని వంశీ అండతో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

- అంబాపురం గ్రామ పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అండతో తోడెటి బెంజిమెన్ మరికొంతమంది రౌడీమూకలు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని, వారి ఫోర్జరీ దస్తావేజులను పరిశీలించి నిందితులపై చర్యలు తీసుకోవాలని అంబా పురం గ్రామ సర్పంచ్ సీతయ్య కోరారు.

- వైసీపీ వాళ్లు తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా తనపైనే దాడులు చేసి అక్రమ కేసులు పెట్టారని గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన వెంకాయమ్మ ఫిర్యాదు చేశారు.

## తహసీల్దారుపై మహిళ ఫిర్యాదు

- తనకు ప్రభుత్వం ఇచ్చిన పొలాన్ని అక్రమంగా ఆన్‌లైన్‌లో తొలగించి సుంకరప్రసాద్ పేరుపై తహసీల్దార్ మార్చాడని, వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని శ్రీ కాశీ నాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామ పంచా యతీకి చెందిన మిద్దె నారాయణమ్మ విజ్ఞప్తి చేశారు.

- భూమి హక్కుదారులు ఎవరో పరిశీలించకుండా వ్యవసాయ భూమిని చదరపు గజాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, కంకిపాడు సబ్‌రిజిస్ట్రార్ త్రినాథ్‌రావు, మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్‌లపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన మూల్పూరి వెంకటలక్ష్మి ఫిర్యాదు చేశారు.

## ఆలయ భూమిని విడిపించాలని వినతి

- గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో 200 ఏళ్ల చరిత్ర ఉన్న యనమం దల సీతారామాంజనేయ స్వామి దేవస్థాన నిర్వహణ కోసం అప్పటి నూజి వీడు జమిందర్ వంశీయులు 16ఎకరాల వ్యవసాయ భూమిని విరాళంగా ఇచ్చారని, నూజివీడు జమీం దారులు సమకూర్చిన భూమితోనే దేవస్థానం నిర్వహణ జరిగేదని ఆ భూమి నేడు కబ్జాకు గురైందని భూమిని విడిపించాలని కంచర్ల ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

- తిరుపతి జిల్లా నాగలాపురం మండలం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన దొమ్మ రాజు శాంతి విజ్ఞప్తి చేస్తూ తన తండ్రి మరణాంతరం ఆ ఆస్తి తన తల్లి, తనకు రాకుండా తన తండ్రి సోదరులు అడ్డుకుంటు న్నారని, రాత్రి వేళల్లో ఇంటికి వచ్చి చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

## కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని వినతి

- గత ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు చెల్లిస్తామని మోస గించిందని, ఒక్క మున్సిపల్‌శాఖలో మాత్రమే అమలుచేసి రాష్ట్ర ప్రభుత్వ వైద్య సంస్థలలో పనిచేస్తున్న పారిశుధ్యం, భద్రతా, చెదపురుగుల నివారణ సిబ్బందిని గాలికొది లేసిందని పలువురు కార్మికులు ఆవేదనవ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.16వేలు ఇస్తామని ఉత్తర్వులు జారీ చేసినా ఇచ్చింది మాత్రం ప్రాంతాన్ని బట్టి ఒకచోట రూ.9 వేలు, మరోచోట రూ10 వేలు, ఇంకొన్ని చోట్ల రూ.12 వేలు మాత్రమేనని తమకు తీవ్ర అన్యాయం చేశారని లబోదిబోమన్నారు. కనీస జీతం ఇవ్వాలని వేడుకున్నారు.

- అల్లూరి జిల్లాకు చెందిన ఓ మహిళ విజ్ఞప్తి చేస్తూ తన భర్త పాముకాటుకు గురై మరణించాడని ఉపాధి అవకాశం కల్పించాలని వేడుకుంది. తనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, తాను బీఏ బీఈడీ చదివానని విన్నవించుకుంది. వెంటనే ఎమ్మెల్యే ఆ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆమె పరిస్థితిని తెలియజేసి ఉద్యోగం కల్పించాలని కోరారు.

## వైసీపీ అనుకూల పీపీలు, ఏపీపీలను మార్చండి



- గుంటూరు జిల్లా కోర్టులో వైసీపీ సానుకూలంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, స్టాండింగ్ కౌన్సిల్‌మెంబర్లను అక్కడ నుంచి మార్చాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ నాయకుడు హజీ హషన్‌బాషాలు విజ్ఞప్తి చేశారు.

- గత కొన్ని సంవత్సరాల నుంచి ఎంపీహెచ్‌ఏ (ఎం) హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5000వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి ని భర్తీచేయాలని అసోసియేషన్‌సభ్యులు అభ్యర్థించారు.

- డిగ్రీ కళాశాలల అవుట్ సోర్సింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులు సమస్యను వివరిస్తూ మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలని కోరారు. మేనిఫెస్టోలో ప్రకటించినట్లు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రభుత్వ పథకాలు అమలుచేయాలని, 62 సంవత్సరాల వరకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

- తాము టీడీపీకి అనుకూలంగా ఉన్నామని తమ షాపులను అక్రమంగా కూల్చి వేయించారని కృష్ణా జిల్లా బాపులపాడు మండలం అరుగోలనుకు చెందిన మాదాల శ్రీని వాసరావు ఫిర్యాదు చేశాడు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి విచారణ చేపట్టి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.









## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం

- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- సంతబొమ్మాళి పట్టణంలో సుడిగాలి పర్యటన

శ్రీకాకుళం(చైతన్యరథం):ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యమివ్వనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండల కేంద్రంలో మంత్రి అచ్చెన్నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. సంతబొమ్మాళిలో దమ్మల వీధి,కంచ్ర వీధులు, బీసీ వీధులు, ఎస్సీ వీధుల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసి స్థానిక సమస్యలు ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ద్విచక్ర వాహనంపై స్థానికులతో కలిసి గ్రామంలో పర్యటించారు. స్థానిక ప్రజలతో కలిసి నివాసాల మధ్య కలియ తిరిగారు. గ్రామంలో సాగునీటి సమస్య, రహదారి సమస్యలు, పక్కా మురుగు కాలువ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సామాజిక భవన నిర్మాణాలు, ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయం ఒకేచోట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డిసెంబర్ నుంచి అమరావతి నిర్మాణపనులు



- ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిలుస్తుంది
- మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి(చైతన్యరథం): ఈ ఏడాది డిసెంబర్ నుంచి రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ చెప్పారు. నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ -2024 సదస్సు శనివారం ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి నారాయణ మాట్లాడుతూ నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. లే అవుట్ లు, భవన నిర్మాణాలకు అనుమతులు సరళతరం చేస్తామన్నారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్ శాఖతో అన్ని శాఖల సాఫ్ట్ వేర్లను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు, 26 జిల్లాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు.

### అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి

# మంత్రి నారా లోకేష్ ఆర్థిక సాయం

- వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్లేందుకు సాదియా అల్మాస్‌కు రూ. 3లక్షలు అందజేత
- ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో సాయం
- దేశానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించిన మంత్రి
- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన సాదియా కుటుంబ సభ్యులు



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.3 లక్షలు అందజేశారు. మాల్టా దేశంలో జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో భారతదేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి ఆర్థిక సాయంచేయాలని శనివారం మంత్రి నారా లోకేష్‌ను సాదియా అల్మాస్ కోరారు. యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనాలంటే రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఆమె తెలిపారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని, చాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు. వెంటనే ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలను స్థానిక నాయకుల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు అందజేయించారు. అడిగిన వెంటనే సోదరుడిలా ప్రోత్సహిస్తూ రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్‌కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడారు. సాదియా చదువుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు. మాల్టా దేశంలో ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు జరిగే వరల్డ్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ పోటీలలో సాదియా పాల్గొనడం మంగళగిరి ప్రజలకు గర్వకారణమని అన్నారు. సాదియా ఆరేళ్లలోనే అద్భుత ప్రతిభ కనబరిచి దేశ చరిత్రలోనే తనదైన ముద్రవేసిందన్నారు. నిరంతరం సాధన చేస్తూ అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. మాల్టా దేశంలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి, మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కిట్స్ పంపిణీ చేశారన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం 29 సంక్షేమ కార్యక్రమాలను నారా లోకేష్ అమలు చేయడం గొప్పవిషయమన్నారు.

గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సాదియా ప్రపంచ వ్యాప్తంగా అనేక పోటీలలో పాల్గొని మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ పోటీల్లో కూడా సత్తా చాటాలని కోరారు. సాదియా అల్మాస్ ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో 9 మెడల్స్ అందుకుని తన ప్రతిభను చాటిందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి, తాడేపల్లిలో రెండు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రిగా విద్యాశాఖను ఎంతో బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామర్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర టీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, సాదియా తండ్రి ఎస్.కె సందాని, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంపై జగన్ రాజకీయం

**- బీజేపీ శాసనసభా పక్షనేత విష్ణుకుమార్ రాజు**

విశాఖపట్నం: అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని జగన్మోహన్ రెడ్డి అనడం దుర్మార్గమని బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విమర్శించారు.ప్రమాదాన్ని జగన్మోహన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందని తెలిపారు. బాధితులు కూడా ఆశ్చర్యపోయే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షతగాత్రులను పరామర్శించి నష్టపరిహారం అందజేశారని అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాల పురావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష సమావేశం నిర్వహిస్తుందని విష్ణుకుమార్ రాజు చెప్పారు. విశాఖలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ గత ఐదేళ్లలో అన్నింటిలోనూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాధనంతో రుషికొండలో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారని విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు.

**రాష్ట్రానికి అన్యాయం చేసిన వైసీపీ: సీఎం రమేష్**

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఏపీకి తీరని అన్యాయం చేసిందని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విమర్శించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగాలంటే సభ్యత్వాలు ఎంతో అవసరమని తెలిపారు.సభ్యత్వ నమోదును నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయలను వివరించి బీజేపీ పట్ల ప్రజలు ఆకర్షితులయ్యేలా నాయకులు కృషి చేయాలన్నారు.

# జగన్ విమర్శలు హాస్యాస్పదం

**- కార్మికమంత్రి సుభాష్ ధ్వజం**




అమలాపురం: అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాద ఘటనకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కార్మిక శాఖ మంత్రి సుభాష్ మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా ప్రమాదం ఘటనను మాజీ సీఎం జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌కు ఏనాడు కార్మికుల సంక్షేమం పట్టలేదని ధ్వజమెత్తారు. కార్మికుల ప్రాణాల పట్ల ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించిందన్నారు. గత వైసీపీ పాలనలో పారిశ్రామిక ప్రమాదాల్లో కార్మికులు మరణించినప్పుడు సీఎం హోదాలో జగన్ ఏరోజు తక్షణం పరామర్శకు వెళ్లలేదని గుర్తుచేశారు. భవన నిర్మాణ కార్మికులను జగన్ వేధించారని.. వారి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. అలాంటి జగన్ ఇప్పుడు కార్మికుల బాగోగుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందంటూ మంత్రి సుభాష్ వ్యాఖ్యలు చేశారు..

# జగన్ మానసిక స్థితి బాగాలేదు

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా విమర్శ**



విశాఖపట్నం: అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు ప్రమాద స్థలానికి వెళ్ళలేదని, ప్రభుత్వం స్పందించిన తీరు బాలేదని జగన్ అనడం చూస్తే ఆయన మానసికస్థితి అర్థమవుతోందన్నారు. పరిశ్రమలో గతంలో సేఫ్టీ ఆడిట్ జరగలేదని అదే ప్రమాదానికి కారణమని పల్లా చెప్పారు. జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. శవ రాజకీయాల మీద పుట్టి... హత్యా రాజకీయాల మీద ఎదిగిన పార్టీ వైసీపీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వెళ్లి బాధితులతో వెకిలి నవ్వులు నవ్వుతూ మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్స్‌ను కూడా దారి మళ్లించారన్నారు. టీడీపీ ఎప్పుడు బాధితుల పక్షాన అండగా ఉంటుందని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం

- ల్యాబ్‌లో రసాయనాలు కలుపుతుండగా వెలువడిన విషవాయువులు
- 24 మంది విద్యార్థులకు అస్వస్థత
- అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచాలని ఆదేశం



గుంటూరు, అమరావతి(చైతన్యరథం): బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో శనివారం సైన్స్ ల్యాబోరేటరీలో ఆరోతరగతి విద్యార్థులు చేసిన ప్రయోగం వికటించి విషవాయువులు విడుదలయ్యాయి. దీంతో ల్యాబ్‌లో ఉన్న 24మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరిగెత్తారు. మరికొంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ఉపాధ్యాయులు వారిని బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సైన్స్ టీచర్ సుజాత.. క్లోరోఫిల్ యాసిడ్, నిమ్మ ఉప్పుతో ప్రయోగం చేసి విద్యార్థులకు చూపించారు. ఆమె బయటకు వెళ్లగానే ఆ మిశ్రమానికి కొందరు విద్యార్థులు కాఫీపొడి, ఉప్పు, పంచదార, శానిటైజర్ కలపడంతో ఒక్కసారిగా విషవాయువులు వెలువడ్డాయి.. దీంతో ల్యాబ్‌లో ఉన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సూపరింటెండెంట్ సిద్ధార్థ్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం పరీక్షలు చేసి చికిత్స అందించారు.

షణ్ముఖ్ అనే విద్యార్థి మినహా మిగిలిన వారందర్నీ డిశ్చార్జి చేశారు. షణ్ముఖ్‌కు గుండె సమస్య ఉండటంతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. బాధిత విద్యార్థులను జాయింట్ కలెక్టర్ సుబ్బారావు పరామర్శించారు. తీశారు.

ఇలాఉంటే బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. ల్యాబ్ లో విద్యార్థులు రకరకాల కెమికల్ మిక్స్ చేసిన సమయంలో ప్రమాదకర వాయువుల విడుదలతో విద్యార్థులకు అస్వస్థత ఏర్పడిన ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని....వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు. విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## రాష్ట్రంలో 11 నగర వనాల అభివృద్ధికి

# కేంద్రం నిధులు మంజూరు

- తొలివిడతగా రూ.15.4 కోట్లు
- 30న వేడుకగా వనమహోత్సవం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమోదం తెలిపి, నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాల అభివృద్ధి నిమిత్తం తొలి విడతగా రూ.15.4 కోట్లను కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో కర్నూలులోని గార్గేయపురం నగర వనం, కడప నగర వనం, విజయనగరం జిల్లా నెల్లిమర్లలో వెలగాడ నగర వనం, చిత్తూరు జిల్లాలో చిత్తూరు డెయిరీ నగర వనం, కలిగిరి కొండ నగర వనం, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో కైలాసగిరి నగర వనం, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ప్రకాశరావుపాలెం నగర వనం, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో శ్రీకృష్ణదేవరాయ కోట ఎకో పార్క్ నగర వనం, కదిరిలో బత్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్క్ నగరవనం, శ్రీకాకుళం జిల్లా పలాసలో కాశీబుగ్గ నగర వనం,విశాఖపట్నంలో ఈస్టర్న్‌ఘాట్ బయో డైవర్సిటీ సెంటర్ నగర వనాలను అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి చర్చించారు. నగర వనాలకు సంబంధించిన పనులపై ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి వేగంగా పనులు సాగుతున్నాయని, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తవుతాయని ఉప ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**30వ తేదీన వన మహోత్సవం**

ఈ నెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, ఇందులో ప్రజలు, ముఖ్యంగా యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు.. అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

# ఆయన అబద్ధాలరెడ్డి

**జగన్‌పై హోంమంత్రి అనిత మండిపాటు**




అనకాపల్లి: అవాస్తవాలు, అబద్ధాలతో బురద జల్లడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి అలవాటేనని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. శనివారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాల, క్షతగాత్రుల పరామర్శకు వెళ్లి నవ్వటం జగన్‌కే చెల్లిందన్నారు. బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడని మండిపడ్డారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీలో బాధితులకు పరిహారంపై జగన్ అసత్యాలు చెబుతున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా జరిగిన ఎల్జీ పాలిమర్స్ పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా, ముగ్గురు మృతుల కుటుంబాలకు ఇప్పటికీ కోటి రూపాయల పరిహారం అందలేదన్నారు. క్షతగాత్రులకు జగన్ ప్రభుత్వం ప్రకటించిన సాయం కూడా చాలా స్వల్పమేనన్నారు. ఇప్పుడు అసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన 17 మంది కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున డబ్బులు పంపిచామన్నారు. తీవ్రంగా గాయపడన వారికి రూ. 50 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 25 లక్షలు పరిహారం అందించామన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జగన్ తెలిసీ తెలియకుండా శవాలు మీద పేలాలు ఏరుకున్నట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రమాద బాధితులకు న్యాయం చేశారన్నారు. గతంలో ఎల్జీ పాలిమర్స్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ.150 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని మంత్రి అనిత డిమాండ్ చేశారు. అప్పట్లో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ రెండు బోర్డులు తప్ప ఏమీ ఏర్పాటు చేయలేదన్నారు. రియాక్టర్లు పాడయినప్పుడు కంపెనీ యజమాన్యాలు స్పందించి సరి చేస్తే ప్రమాదాలు జరగవని చెప్పారు. ఒక్కొక్క రియాక్టర్‌కు పది లక్షలు నుంచి కోటి రూపాయలు ఖర్చవుతుందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సంభవించేటప్పుడు అలారం కూడా మోగని పరిస్థితి ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రస్థాయిలో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు.

చైతన్యరథం

# ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న డీవీసీ ఆసుపత్రి

- 6వ వార్షికోత్సవంలో మంత్రి సత్యకుమార్ ప్రశంస
- ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని వెల్లడి



గుంటూరు(చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపర్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. గుంటూరు జిల్లా వడ్లమూడిలోని డీవీసీ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ 6వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డీవీసీ హాస్పిటల్ ఆరవ వార్షికోత్సవానికి హాజరై కొత్త కార్డియాలజీ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇంత తక్కువ సమయంలో మంచి పేరు తెచ్చుకున్న ఈ హాస్పటల్ నిర్వాహకుడు నరేంద్రకు, ఇందుకు కారణమైన అందరికీ అభినందనలు తెలిపారు. దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి ఈ ప్రాంత రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. సంగం డెయిరీ చైర్మన్‌గా, రెవెన్యూ మంత్రిగా ప్రజల ప్రయోజనాల కోసం ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఆయన తనయుడు నరేంద్ర తండ్రికి తగిన కొడుకుగా ఈ ప్రాంత రైతులు, ప్రజల కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు. వీరయ్య చౌదరి పేరిట ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. తక్కువ సమయంలోనే ఈ ఆసుపత్రి 10 సూపర్ స్పెషాలిటీ సేవలు, మరో 15స్పెషాలిటీ సేవలతో గొప్ప సేవలందించటం అభినందనీయమన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి నెలకొందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రతిరోజూ దాదాపు రెండు లక్షల యాభై వేల మంది అవుట్ పేషెంట్లు చికిత్స పొందుతున్నారు.వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుమారు 11వేల మంది వైద్యులు పనిచేస్తున్నారు.ఈ ఆసుపత్రు ల్లో మొత్తం పడకల సామర్థ్యం దాదాపు 35,000. ఈ క్రమంలో గత రెండు నెలలుగా పరిస్థితిని సమీక్షించిన తర్వాత, ప్రతిరోజూ సుమారు 30,000 మంది ఔట్ పేషెంట్లు వచ్చే 11పాత ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లలో సౌకర్యాలు మెరుగుపరచడానికి నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. అన్ని ఆపరేషన్ థియేటర్లలో ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్‌లను పునరుద్ధరించి, ప్రతి ఆసుపత్రిలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్‌రే పరికరాలు అందుబాటులో ఉంచుతామన్నారు. అన్ని జనరల్ హాస్పిటల్స్‌లో సూపర్ స్పెషాలిటీ సేవలు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గుండె, కిడ్నీ, కాలేయ మార్పిడి వంటి అధునాతన శస్త్ర చికిత్సలు జరిపించేందుకు, సూపర్ స్పెషలిస్ట్, స్పెషలిస్ట్ డాక్టర్ల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రుల ఆవరణలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీవీసీ హాస్పిటల్ చైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, వైద్యులు, సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.







# స్కిల్ సెన్సస్.. రాష్ట్రాభివృద్ధికి కీలకం

- దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో నిర్వహణ
- యువతకు ఉపాధి కల్పన
- అందుబాటులో పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు
- పెరగనున్న తలసరి ఆదాయం

అమరావతి(చైతన్యరథం): దేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో స్కిల్ సెన్సస్ (నైపుణ్య గణన) చేపడుతున్నారు. ఇటు యువతలో నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించటం. అటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించటం లక్ష్యంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపడుతోంది. ఈ రెండు లక్ష్యాలను సాధిస్తే అంతిమంగా ఉద్యోగాల కల్పనకే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుదలకు దోహదపడుతుంది. స్కిల్ సెన్సస్ అంటే రాష్ట్ర యువతలోని నైపుణ్యాలు, సామర్థ్యాల సమగ్ర సర్వే. ఈ ప్రక్రియ వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలకు అందరికీ ప్రయోజనకరంగా ఉంటుంది.

రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో తొలుత ప్రయోగాత్మకంగా ఈ సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వే పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఎంతమంది ఉద్యోగం లేకుండా ఉన్నారు.. విద్యార్హతలతో సంబంధం లేకుండా చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఎంత మంది ఇంకా మంచి ఉద్యోగం కోరుకుంటున్నారు? నిరక్షరాస్యులు ఎంతమంది? వారికి అవసరమయ్యే శిక్షణ.. ఇలా సమస్త సమాచారం అందుబాటులోకి రానుంది. ఈ సమాచారం రానున్న కాలంలో నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుందని అంచనా. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, ఉద్యోగులు, చదువుకుని ఉద్యోగం రాని వారు, ఉద్యోగం చేస్తుంటే సంఘటిత రంగమా.. అసంఘటిత రంగమా, నిరుద్యోగులైతే విద్యార్హతలేమిటి, బీటెక్ చదివితే టెక్నికల్ నాలెడ్జ్ ఉందా.. ఇలా సమాచారం సేకరిస్తారు. యువతలోని బలాలు, బలహీనతలను అర్థం చేసుకుని, వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడానికి, మెరుగుపరచాల్సిన నైపుణ్యాలను గుర్తించడం కోసం ఉపయోగపడుతుంది. వీరి నైపుణ్యాలు, ఆసక్తులకు సరిపోయే ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా పెట్టుకోవడానికి ఈ సర్వే ఉపకరిస్తుంది.

కంపెనీలకు కావాల్సిన ప్రతిభావంతులైన అభ్యర్థులను గుర్తించడం సులభతరం అవుతుంది. యువతలో అవసరమైన నైపుణ్యాల లోటును గుర్తించి, తగిన శిక్షణ కార్యక్రమాల ద్వారా మరింత మెరుగుపర్చేందుకు వీలవుతుంది. అదే సమయంలో యువతలో నాయకత్వ పాత్రలను భర్తీ చేసే సామర్థ్యం ఉన్న వారిని గుర్తించడానికి కూడా ఈ సమాచారం వాడుకోవచ్చు. నైపుణ్యం కలిగిన మానవ వనరులకు అందుబాటులోకి తేవడం ద్వారా పరిశ్రమలను ఆకర్షించడానికి, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడానికి ఈ సర్వే ఉపకరిస్తుంది. విద్యా విధానాలు, పాఠ్యాంశాలను ఉద్యోగ, మార్కెట్ అవసరాలకు సరిపడేలా అనుసంధానించి అభివృద్ధి చేయడానికి అవసరమైన సమాచారంగా వాడుకోవచ్చు. నిరుద్యోగిత, పేదరికం వంటి సామాజిక సమస్యలను పరిష్కరించడానికి నైపుణ్యాభివృద్ధి అవసరాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

సర్వేలో వెల్లడైన అంశాల విశ్లేషణ ఆధారంగా నైపుణ్య లోటు సమస్యలను పరిష్కరించడానికి, ఉన్న బలాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి తగిన వ్యూహాలను రూపొందించుకునే వీలు ప్రభుత్వానికి ఉంటుంది. ఎవరికి ఏ రంగంలో నైపుణ్య శిక్షణ అవసరమో గుర్తించిన అనంతరం నైపుణ్య కళాశాలలు, యూనివర్సిటీల్లోనూ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తారు. ఎలాంటి నైపుణ్యాలు కావాలో కంపెనీల నుంచి సైతం వివరాలు తీసుకుంటారు. వాటికి అనుగుణంగా శిక్షణ ఇచ్చి, ఆయా కంపెనీలకు అనుసంధానం చేస్తారు. మొత్తమ్మీద ఈ స్కిల్ సెన్సస్‌ను రాష్ట్ర అభివృద్ధికి కీలక ముందడుగుగా భావించవచ్చు.

# విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనత

- దేశంలోనే తొలిసారిగా మంకీపాక్స్ ఆర్టీ పీసీఆర్ కిట్ తయారీ

విశాఖ: విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనతను సొంతం చేసుకుంది. కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి కావాల్సిన పలు దేశీయ ఉత్పత్తులు అందించిన ఈ సంస్థ తాజాగా.. మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తయారైన తొలి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది.

మెడ్‌టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ.. ఎర్బామ్ డీఎక్స్ మంకీ పాక్స్ కెక ఆర్టీ-పాక్స్ పేరిట కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్‌కు ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతి లభించింది.

ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న భారతదేశ స్థానాన్ని ఈ నూతన ఆవిష్కరణ ప్రతిబింబిస్తుందని మెడ్‌టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ అన్నారు.







# అమరావతి నిర్మాణానికి కొత్తగా టెండర్లు

- పనుల ప్రారంభానికి మరో మూడు నెలలు
- మంత్రి నారాయణ వెల్లడి
- రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ పనుల పరిశీలన
- 50 శాతం పూర్తయిందని వెల్లడి

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు వేగంగా జరుగుతున్నాయని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పీ నారాయణ చెప్పారు. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథితో కలిసి శనివారం నారాయణ రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనులను, వెంకటపాలెం, శాఖమూరులో నర్సరీలు, పార్కులను పరిశీలించారు. శాఖమూరులోని సెంట్రల్ పార్కులో ల్యాండ్ స్కేపింగ్ యంత్రంతో మంత్రి నారాయణ స్వయంగా గడ్డి చదును చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్ పనులు 50 శాతం పూర్తయ్యాయన్నారు. రాజధానిలో భవనాలు,రోడ్ల తో పాటు మంచి వాతావరణం, పార్కులు ఉండాలన్నారు. అందుకే 4 పెద్ద పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాఖమూరులో 300 ఎకరాల్లో సెంట్రల్ పార్క్ నిర్మాణం చేపట్టామన్నారు. వచ్చే 6 నెలల్లో నాలుగు పార్కులు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. రాజధాని నిర్మాణానికి గతంలో ఇచ్చిన టెండర్లను రద్దు చేసి మళ్ళీ కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు. అమరావతిలో పనులు ప్రారంభానికి మరో మూడు నెలలు పడుతుందన్నారు.






# సోలార్ విద్యుదుత్పత్తికి ప్రభుత్వం ప్రాధాన్యం



- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 4 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం

ప్రకాశం(చైతన్యరథం): సోలార్, విండ్ పవర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం మారెళ్లలో 4 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను శనివారం మంత్రి ప్రారంభించారు. ఓర్సీహెచ్ సంస్థ నిర్వహ ణలో ఈ ప్లాంట్ రూపుదిద్దుకుంది. సుమారు 18 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్‌ను కేవలం 80 రోజుల్లోనే పూర్తి చేశారు. ఈ ప్లాంట్ నుంచి విద్యుత్ మారెళ్ల సబ్‌స్టేషన్‌కు అనుసంధానం చేశారు. అనంతరం ఇది గ్రిడ్‌కు కనెక్ట్ అవుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ మారెళ్లలోని వ్యవసాయేతర భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సోలార్ ప్లాంట్లు రాష్ట్ర వ్యాప్తంగా మరెన్నో రావాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షిం చారు. సోలార్ విద్యుదుత్పత్తితో కర్బన ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగు తుం దని అన్నారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలను అందజేస్తుందని వివరించారు. గత ప్రభుత్వం హయాంలో కనీసం 100 మెగావాట్ల ఉత్పత్తి కూడా జరగలేదని ఆరోపించారు. దీంతో నాడు ప్రజలకు కరెంట్ కష్టాలు తప్పలేదన్నారు. నేడు చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభు త్వంలో ప్రజావసరాలకు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో చంద్రబాబు సూచనలతో సోలార్, విండ్, పీఎస్పీ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్‌తో విద్యుదుత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని వివరించారు. రానున్న రోజుల్లో సాంప్రదాయేతర విద్యుదుత్పత్తిలో దేశంలో ఏపీని అగ్ర గామిగా నిలిపే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్‌సాగర్, విద్యుత్ ఎస్‌ఈ కె.వి.వి. సత్యనారాయణ, డీఈ ఎస్.కె.కరీం, ఏడీఈ కె.పిచ్చయ్య, ఏఈ వీరబ్రహ్మం. ఐఎల్ఐఓఎస్ సీఈవో నవీన్ ఉన్నం, సీఈవో అశోక్, కంపెనీ ఇంజనీర్లు, టీడీపీ నాయకులు మారెళ్ళ సుంకర రాఘవరెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, మట్ట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

## ◆ దొనకొండలో మొక్కలు నాటిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): 'మొక్కలను పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం దొనకొండలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్ష్మి చేపట్టారు. ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు వలె ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. కొద్దిరోజుల పాలనలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజారంజకంగా పాలన అందిస్తున్నారని, ఇందుకు ప్రకృతి సైతం కరుణిస్తున్నదని అన్నారు. వర్షాలు సకాలంలో కురవడంతో పాటు డ్యాములు నిండాయని, రైతులకు కూడా మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ వర్షాల సీజన్లో భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం ప్రకృతిని పరిరక్షించేందుకు మొక్కల పెంపకాన్ని అందరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మీ ఇంట్లో మీ బిడ్డ జన్మించినా, మీ పుట్టినరోజు జరుపుకున్నా ఇలా ఏ వేడుకైనా గుర్తుగా ఒక మొక్క నాటి ఆ మొక్కను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. దొనకొండలో ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రతిఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో మొక్కలు పెంచే కార్యక్రమానికి అందరూ శ్రీకారం చుట్టాలని లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల టీడీపీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, దొనకొండ గ్రామ సర్పంచ్ కొంగలేటి గ్రేస్ లక్ష్మీ కుమారి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి టాప్ స్కోర్‌లో నిలిచిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ పంపించిన ప్రశంసాపత్రాలను అందజేస్తున్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

# ప్రతి పని నాణ్యతగా, నిర్దిష్ట గడువులోగా జరగాలి

## ◆ అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోపే రూ.20.40 కోట్ల నిధులు వచ్చాయి
## ◆ గత ఐదేళ్లలో నిధులు లేక అధ్వాన్నస్థితిలో గ్రామాలు
## ◆ పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో జరిగే ప్రతి పని నాణ్యతగా ఉండాలని.. నిర్దిష్ట గడువులోగా జరిగేలా చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి మండలాల వారిగా నిధులు విడుదలైనట్టు సునీత వివరించారు. ఇందులో ఆత్మకూరుకు 2.50కోట్లు, అనంతపురం రూరల్ కి 5కోట్ల, 10లక్షలు, రాప్తాడుకు 2కోట్లు, కనగానపల్లికి 3కోట్లు, రామగిరికి 3కోట్లు, చెన్నేకొత్తపల్లికి 3కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. అలాగే రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో 1.80కోట్లు అదనంగా నిధులు మంజూరైనట్టు వివరించారు. మొత్తం 20కోట్ల, 40లక్షలతో వచ్చేనెల నుంచి పనులు ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఇప్పటికే గ్రామాల వారిగా ఎక్కడెక్కడ అవసరం ఉందన్నది గుర్తించామని సునీత వివరించారు. ఈ పనుల ద్వారా గ్రామాల్లో రోడ్ల సమస్య తీరే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని.. కనీసం నిధులు కేటాయించకుండా పాలన సాగించారని సునీత విమర్శలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే ఉపాధి హామీ పథకం కింద రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ పనులన్నీ నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంతే కాకుండా నిర్ణీత కాల వ్యవధిలోనే పూర్తీఅయ్యేలా చూసుకోవాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేదని ఆమె స్పష్టం చేశారు.




# ఖర్చు రూ.11కోట్లు.. కట్టింది 54 ఇళ్లు

## ◆ జగనన్న కాలనీల్లో అవినీతి బాగోతాన్ని బయటపెట్టిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు (చైతన్యరథం): కందుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను విన్నవించగా, వాటి పరిష్కారాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలో భారీ దోపిడీ జరిగిందని విమర్శించారు. కందుకూరు మండలంలో 15 లేఅవుట్లు వేయగా... భూమి కొనుగోళ్ళు, చదును చేయడం లాంటి పనుల కోసం దాదాపు 8 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. మొత్తం 506 మంది లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేస్తే, కేవలం 54 ఇళ్ళు మాత్రమే కట్టారని అన్నారు. మొత్తంగా 11 కోట్లు ఖర్చు చేస్తే పది శాతం కూడా ఇళ్ళు నిర్మించలేదని చెప్పారు. మిగిలిన లబ్దిదారులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో టిడ్కో ద్వారా చంద్రబాబు ఎంతోమంది పేదలకు సొంత ఇళ్ళు అందించారని, ప్రస్తుతం పట్టణంలో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ క్రాప్ విధానంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, కౌలు రైతులకు కూడా ఈక్రాప్ సౌకర్యం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. అలాగే 90 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల భీమా పథకం పైన కూడా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్డిడిఎస్ స్కీం ద్వారా త్వరలో జరగనున్న గ్రామసభల్లో విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. లో వోల్టేజ్ సమస్య నివారణకు పలుకూరుకు కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు ఎమ్మెల్యే చెప్పారు. మహాకూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత తమ పైన, అధికారులపైన ఉందని నాగేశ్వరరావు అన్నారు. అధికారులు బాధ్యతతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూర్య, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ ఇక్బాల్, డిఎల్ పిఓ కృష్ణమోహన్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పేదల కడుపు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ◆ ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య
## ◆ అన్నా క్యాంటీన్‌లో అల్పాహారం స్వీకరించిన నేతలు

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు ఆర్.ఆర్ పేటలోని అన్నా క్యాంటీన్‌ను శనివారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి సందర్శించి, అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... క్యాంటీన్ లో ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయన్నారు. ఏలూరులో 4, నూజివీడులో 1 అన్న కాంటీన్లను ప్రారంభించారని, త్వరలో జంగారెడ్డిగూడెంలో కూడా ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, మరో 103 వచ్చే నెలాఖరు నాటికి ప్రారంభిస్తామన్నారు. అందుకు ఏటా రాష్ట్ర ప్రభుత్వం 236 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం 5 రూపాయలకే అందిస్తున్నామన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు. పేదలు, రైతుల సంక్షేమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ... పేదలకు పట్టెడన్నం పెట్టడానికే అన్నా క్యాంటీన్లు పెట్టామన్నారు. జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు రూ: 50 వేలు, దాకారపు రాజేశ్వరరావు రూ : 50 వేలు అన్నా క్యాంటీన్లకు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ డి బలరామ్ ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు, దాసరి ఆంజనేయులు, చోడే వెంకటరత్నం, ఆర్నేపల్లి తిరుపతి, మాగంటి హేమసుందర్, పిలారిశెట్టి సురేష్, మాగంటి ప్రభాకర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# వైసీపీ ఐదేళ్ల నిర్లక్ష్యం.. పడకేసిన పారిశుద్ధ్యం

◆ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ఆగ్రహం

◆డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో నగరంలోని ఏ ప్రాంతంలోనూ డ్రైనేజీ పనులు చేపట్టలేదని, ఫలితంగా సైడ్ డ్రైన్లలో సిల్ట్ తొలగించకపోవడంతో డ్రైన్లు పూర్తిగా పూడుకుపోయి రోడ్లపైకి డ్రైనేజీ మురుగునీరు పొంగి పొర్లుతున్నదని, ఫలితంగా నగరవాసులు అనేక అంటువ్యాధుల బారిన పడుతున్నారని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం 7వ డివిజన్ మొగల్రాజపురం గుమ్మడివారి వీధిలో పాడైపోయిన డ్రైయిన్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీలోని పూడికలను తీయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులకు డ్రైనేజీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని గద్దె రామ్మోహన్‌రావు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల వద్ద నుంచి చెత్తకు పన్ను వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ డ్రైనేజీల క్లీనింగ్‌పై పెట్టిఉంటే నగరంలో డ్రైనేజీ సమస్య ఉండేది కాదన్నారు. విజయవాడ నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని గద్దె రామమ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాసరావు, అన్నే వీరభోగ వసంతరాయులు, దోమకొండ రవి, మాదాల మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు.



# పేదలకు అండ గద్దె కుటుంబం

◆ రూ.60 వేలు ఆర్ధికసాయం అందజేసిన గద్దె క్రాంతికుమార్

విజయవాడ (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురికి టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ రూ.60వేల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం ఉదయం 5వ డివిజన్ క్రీస్తురాజపురంలోని డివిజన్ టీడీపీ కార్యాలయం వద్ద 5వ డివిజన్‌కు చెందిన కొడాలి గంగాధర్‌కు వారి ఇద్దరి పిల్లల కాలేజీ ఫీజుల నిమిత్తం రూ.30 వేలు, అలాగే టీడీపీ కార్యకర్త మోజేస్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ టీడీపీ అధ్యక్షులు నందిపాటి దేవానంద్ మాట్లాడుతూ... గద్దె రామమోహన్ కుటుంబం మొత్తం పేదల పక్షాన ఉంటూ వారికి ఏ ఇబ్బందులు వచ్చిన వారి వంతు సహాయ సహకారాలు అందిస్తుంటారన్నారు. కొడాలి గంగాధర్ ఇద్దరి పిల్లలకు గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కాలేజీ ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని తాము గద్దె రామమోహన్ దృష్టికి తీసుకువెళ్ళగా శనివారం ఆయన కుమారుడు గద్దె క్రాంతికుమార్ వారికి రూ.30 వేలు ఆర్థిక సాయం చేశారన్నారు. అలాగే అనారోగ్యం పాలైన పార్టీ కార్యకర్త మోజేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. పేదలకు ఏ అవసరం వచ్చిన తీర్చుతున్న గద్దె రామమోహన్ కుటుంబానికి డివిజన్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# దోపిడీ ద్వారంపూడికి జైలు ఖాయం

◆టీడీపీ నేతల వెల్లడి

కాకినాడ (చైతన్యరథం): ప్రశాంత కాకినాడ నగరంలో అక్రమాలు, అన్యాయాలు, భూ కబ్జాలు, దోపిడీలు చేసిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి త్వరలోనే జైలుకి వెళ్ళడం ఖాయమని కాకినాడ సిటీకి చెందిన టీడీపీ నేతలు తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అరాచకాలు చేయడంతో పాటు దొంగ బియ్యం అక్రమ ఎగుమతి, గంజాయి ఇతర మాదకద్రవ్యాల వ్యాపారాలను చేసి ప్రోత్సహించి ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేశారంటూ వారు ద్వారంపూడిపై మండిపడ్డారు.

కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ద్వారంపూడి నాలుగు రోజుల క్రితం సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), టీడీపీ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతూ రాసిన లేఖపై వారు స్పందించారు. ఈ సందర్భంగా వీరు, రమేష్, బాలాజీ మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో ద్వారంపూడి కాకినాడ పోర్టును ఎన్నో అక్రమాలకు కేంద్రంగా చేసుకొని తన వ్యాపారాలను కొనసాగించారన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దొంగ బియ్యం ఇతర మాదకద్రవ్యాలు ఎగుమతి కాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో అతను గగ్గోలు పెడుతున్నారని చెప్పారు . కాకినాడ పోర్టులో అక్రమ రవాణా జరగకుండా తాము చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయగా, కార్యక్రమాలు పోర్టులో చురుగ్గా సాగేందుకు మరో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోర్టు పేరు ప్రఖ్యాతలు



పెంచుతామన్నారు. పోర్టులో కార్మికులకు నష్టం జరుగుతుందంటూ ద్వారంపూడి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. త్వరలోనే ద్వారంపూడి అరాచకాలను బహిర్గతం చేస్తామన్నారు.

ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి తమ కార్యకర్తల ఇళ్లను కూల్చారని, టీడీపీ జిల్లా కార్యాలయంపై దాడి చేశారని, జన సైనికులను రాళ్లతో కొట్టించారని చెప్పారు. నాడు ద్వారంపూడి చేసిన అక్రమాలను ప్రశ్నించామని, నేడు వాటిని ఆధారాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తమ నేత కొండబాబు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్, జనసేనాని పవన్‌కళ్యాణ్ వంటి వారిపై నోటు దురుసుతో వ్యక్తిగతంగా విమర్శించిన ద్వారంపూడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టమని, చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నో అక్రమాలు చేసిన ద్వారంపూడి , అతని అనుచరుల బట్టలు విప్పించే పరిస్థితి వస్తుందని వీరు, రమేష్, బాలాజీ చెప్పారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిన జగన్ , వైసీపీ నాయకులు మూడు నెలల పాలన పూర్తికాని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటంటూ వీరు, రమేష్, బాలాజీ హేళన చేశారు.



తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల జగదీశ్వర్ రెడ్డి కుమార్తె రుత్విక, అభిజిత్ రెడ్డిల ఎంగేజ్మెంట్ ఫంక్షన్ హైదరాబాద్‌లో నార్సింగ్‌లోని కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నాట్స్ మాజీ అధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధువరులను ఆయన ఆశీర్వదించారు.

# పంచాయతీల సమగ్రాభివృద్ధే లక్ష్యం

◆పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్పష్టం

పీలేరు (చైతన్యరథం): గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పీలేరు గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులను గుర్తించేందుకు నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... స్థానిక సంస్థలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఆయా పంచాయతీల అభివృద్ధి కోసం కావాల్సిన పనులు గుర్తిస్తున్నారన్నారు. వారిద్దరి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరూ గ్రామస భల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం ఆయన సభకు హాజరైన మహిళలను వారి ప్రాంతాల్లోని సమస్యలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. తమ ప్రాంతంలో పంచాయతీ నీటి సరఫరా సరిగ్గా జరగడం లేదని స్థానిక ఆర్టీసీ నల్లగుట్ట, దిల్షాద్ నగర్‌లోని మహిళలు తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి కావాలని రాజీవ్ నగర్ కాలనీ మహిళలు విజ్ఞప్తి చేశారు. కావలిపల్లెలోని అంగనవాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకుం దని, దానిని తొలగించి కొత్త భవనం నిర్మించాలని ఆ ప్రాంత మహిళ లు కోరారు. సమస్యలన్నింటినీ వారం రోజుల్లో పరిష్కరిస్తానని ఈ సం దర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.




# చదువుతో ఉన్నత స్థానం

◆ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

విస్సన్నపేట (చైతన్యరథం): చదువే సంపదని, మన జీవితంలో ఎన్ని ఆస్తులు సంపాదించినా కరిగిపోతాయని, కానీ చదువు మాత్రం శాశ్వతమని, ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. వికాస్ విద్యాసంస్థ ఒక మహావృక్షంగా తయారవడానికి వెనుక నర్సిరెడ్డి కఠోర శ్రమ ఉందని అన్నారు. విస్సన్నపేట పట్టణంలోని వికాస్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలో వికాస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి మాట్లాడుతూ, 1993లో ప్రారంభమైన వికాస్ విద్యాసంస్థ ఒక మహావృక్షంగా తయారవడానికి నర్సిరెడ్డి కఠోర శ్రమతో పాటు ఉపాధ్యాయుల పట్టుదల, విద్యార్థుల అంకితభావం విజయానికి కారణమని



అన్నారు. నర్సిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు పేద పిల్లలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్న గొప్ప వ్యక్తని అన్నారు. విస్సన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ వసతికి నిధులు లేక ఆగిపోయిందని 10 లక్షలు ఖర్చు అవుతుందని, డాక్టర్ , డెవలప్మెంట్ సిబ్బందితో చర్చించుకొని నర్సిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళటంతో ఆపరేషన్ థియేటర్‌కు అయ్యే 10 లక్షలు సాయం చేస్తానని గొప్ప మనసుని చాటుకున్నారని అన్నారు. నర్సిరెడ్డి వికాస్ విద్యా సంస్థలతో పాటు విస్సన్నపేటను కూడా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కొంతమంది వ్యక్తుల వల్ల కొన్ని సంస్థల ద్వారా కొన్ని ప్రాంతాలకు విపరీతమైన పేరు వస్తుందని అలాగే భవిష్యత్తులో విస్సన్నపేట వికాస్‌పేటగా మారతుంద నడంలో అతిశయోక్తి లేదన్నారు. ఎమ్మెల్యేలు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు నర్సిరెడ్డి లోకల్ అని అన్నారు. వికాస్ విద్యా సంస్థ శాశ్వతం, ఒక ఎమ్మెల్యే పదవీకాలం 5 సంవత్సరాల మాత్రమే అన్నారు. వికాస్ విద్యాసంస్థలు 100 ఏళ్ళు ఉండి కొన్ని లక్షల మందిని తయారుచేసి మీ కుటుంబాల్లో వెలుగులు నింపడానికి మీ వికాసం వికాస లక్ష్యమని అన్నారు.

8,9,10 ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ విద్యార్థులు ఐఐటీ ఫౌండేషన్ ఏర్పాటు చేస్తానని, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు పెట్టి నియోజకవర్గంలో ఐఐటికి 100 మంది వెళ్లే విధంగా చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం వికాస్ కాలేజీలో కంప్యూటర్ ల్యాబ్‌ను నర్సిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.